క్లుప్తంగా

సర్పంచ్‌కు పరామర్శ



సర్పంచ్ రాఘవను పరామర్శిస్తున్న సమన్వయకర్త మక్బూల్ అహ్మద్

కదిరి అర్బన్: కొండమనాయునిపాళెం సర్పంచ్ రాఘవను వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ సోమవారం పరామర్శించారు. సిద్ధం బహిరంగ సభలో ప్రమాదవశాత్తూ కింద పడడంతో కాలికి గాయమైంది. ఈ సందర్భంగా సమన్వయకర్త ఆయన్ని పరామర్శించి, విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

తనకల్లు: రాప్తాడులో 'సిద్ధం' సభకు వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడి తిరుపతిలో చికిత్స పొందుతున్న ఎంసీ తండాకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త వెంకటరమణనాయక్‌కు వైద్య ఖర్చుల కోసం నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ రూ.20వేల ఆర్థికసాయం అందించారు. ఈ మొత్తాన్ని నాయకులు దుస్సాని నీలకంఠారెడ్డి ద్వారా సోమవారం వెంకటరమణానాయక్ కుటుంబ సభ్యులకు చేర్చారు.

100 మంది రక్తదానం

కదిరి టౌన్: కుమ్మరవాండ్లపల్లిలోని స్పేస్ జూనియర్ కళాశాలలో సోమవారం మానస ధార సేవా సంస్థ వ్యవస్థాపకుడు, హరీష్ స్కూల్ అడ్వైజర్ ఎం.ఎస్ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రశాంత్ మాట్లాడుతూ తమ తల్లి పద్మా శ్రీనివాస్ జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ కదిరి వారి సహకారంతో స్పేస్ పూర్వ విద్యార్థుల సౌజన్యంతో కదిరి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ మెడికల్ అధికారి డాక్టర్ శ్రీవాణి, వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేసి ఎటువంటి సమస్యలు లేని 100 మందితో రక్తదానం చేయించారు

కమనీయం... కల్యాణోత్సవం



భావనా రుషీంద్రులస్వామికి కల్యాణోత్సవం చేస్తున్న అర్చకులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని శ్రీ పద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం భద్రావతి భావనా రుషీంద్రుల కల్యాణ మహోత్సవం కమనీయంగా సాగింది. మార్కెట్ వీధిలోని మార్కండేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై భద్రావతి భావనా రుషీంద్రుల ఉత్సవ మూర్తులను ప్రత్యేక పూలతో అలంకరించారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షుడు జక్కా చిన్న శింగరయ్య, ఉపాధ్యక్షులు జింకా రామంజినేయులు, గోలి నాగభూషణ, ప్రధాన కార్యదర్శి జింకా చిన్నప్ప, సహాయ కార్యదర్శి బోడగల శంకర్, కోశాధికారి పొరాళ్ల పుల్లయ్య, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేతిరెడ్డిని పూలమాలలు, శాలువాలు, స్వామి చిత్రపటంతో ఘనంగా సత్కరించారు. అనంతరం వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తుల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. పూజల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పద్మశాలీయ బహుత్తమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సంక్షేమ అధికారి రామసుబ్బారెడ్డి

పుట్టపర్తి అర్బన్: ఉమ్మడి అనంతపురం జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన జి.రామసుబ్బారెడ్డి కలెక్టర్ అరుణ్‌బాబును సోమవారం కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం రామసుబ్బారెడ్డికి వైఎస్సార్‌టీఏ, పీఆర్‌టీయూ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. అభినందించిన వారిలో పీవీ రమణారెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, రామమోహన్, సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న సైన్స్‌ఫేర్



నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

రామగిరి: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని టింబక్టు కలెక్టివ్, చిగురు సంస్థ ఆధ్వర్యంలో సైన్స్‌ఫేర్ నిర్వహించారు. ఈ సందర్భంగా 80 మంది విద్యార్థులు 43 రకరకాల నమూనాలను ప్రదర్శించారు. అనంతరం సంస్థ సిబ్బంది మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలోని చిన్నారులకు సైన్స్‌పై అవగాహన కల్పించేందుకు సైన్స్‌ఫేర్ నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీయొచ్చన్నారు. కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ రామన్న, సిబ్బంది కల్పన, ఆనంద్, అడవి రాముడు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మంచికి అండగా నిలవండి

- మీ కుటుంబాలకు లబ్ధి కలిగి ఉంటే వైఎస్సార్‌సీపీని గెలిపించండి
- నిరుపేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



పొజిషన్ సర్టిఫికెట్లు అందుకున్న పేదలతో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: ఎవరి పాలనలో మంచి జరిగింది.. సంక్షేమ పథకాల ద్వారా మీ కుటుంబాలకు లబ్ధి కలిగిందా ఆలోచించి.. మంచి చేసిన పార్టీకి అండగా నిలవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలకు సూచించారు. వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపిస్తే మీ కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. ధర్మవరంలోని 22వ వార్డు సాయినగర్‌లో మూడు దశాబ్దాలు నివాసముంటున్న 46 కుటుంబాలకు సోమవారం ఎమ్మెల్యే తన నివాసంలో పొజిషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. సాయినగర్ సచివాలయ పరిధిలో దాదాపు రూ.32 కోట్ల వరకు సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజలు లబ్ధి పొందారన్నారు. ప్రస్తుతం రూ.40 లక్షల సాధారణ నిధులతో రోడ్లు, కాలువలు వేయించామని తెలిపారు. ఒక్క వార్డులోనే 450 మందికిపైగా ఇంటి పట్టాలు అందించామని వివరించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వలంటీర్ల ద్వారా ఇంటింటికీ ప్రభుత్వ సేవలు, సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని, గతంలో పాలన ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందో ఆలోచించాలని సూచించారు. పేద, మధ్య తరగతి వారికి కూలినాలి చేస్తేనే కుటుంబం గడిచేదని, అలాంటి కుటుంబాలకు ఆసరాగా ఉండాలనే సీఎం ఇన్ని పథకాల ద్వారా ఆర్థికసాయం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఎలా సాయం అందేది.. అప్పుడు జన్మభూమి కమిటీ వాళ్లు సంక్షేమ పథకాలన్ని దోచేశారన్నారు. కాని ఇప్పుడు ముఖ్యమంత్రి జగన్ సచివాలయ వ్యవస్థతోపాటు జన్మభూమి కమిటీ చెప్పిన వారికే పథకాలు అందేవన్నారు. కానీ వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హత ఉంటే చాలు ఎవ్వరికైనా పథకాలను వారి దరికి చేరుతున్నాయన్నారు. ఈ ప్రభుత్వం వల్ల సంక్షేమ పథకాలు వచ్చి ఉంటే మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కరోనా సమయంలో బంధువులు కూడా ఇళ్ల వద్దకు రాలేదని, ఆ సమయంలో వలంటీర్లు మాత్రమే తోడుగా ఉండి అన్ని విధాలా ఆదుకున్నారని గుర్తు చేశారు. వారి ప్రాణాలను ఫణంగా పెట్టి మీకు సాయం చేశారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పర్వతయ్య కుటుంబానికి పరామర్శ

తాడిమర్రి: రామాపురానికి చెందని వైఎస్సార్‌సీపీ కార్యకర్త కుంటాల పర్వతయ్య ఆదివారం రాప్తాడు సిద్ధం సభకు వెళ్తూ గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోమవారం రామాపురం వెళ్లి పర్వతయ్య మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంటాల పుల్లయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు కుంటాల శంకరయ్య, అంతపు వెంకటరెడ్డి, అంతపు ఈశ్వర్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ మల్లప్పగారి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి కూడా రామాపురం వెళ్లి పర్వతయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

జెడ్పీటీసీ ఆరోగ్యంపై ఎమ్మెల్యే ఆరా



జెడ్పీటీసీని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని కదిరిలోని నివాసంలో కోలుకొంటున్న జెడ్పీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డిని సోమవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ సేవాదళ్ నాయకులు విశ్వనాథరెడ్డి ఉన్నారు.

దుబ్బార్లపల్లిలో వ్యవసాయ పరికరాల చోరీ

రామగిరి: మండలంలోని దుబ్బార్లపల్లిలో ఆదివారం రాత్రి ముగ్గురు రైతులకు చెందిన వ్యవసాయ పరికరాలు చోరీకి గురయ్యాయి. రైతు సుబ్బయ్యకు చెందిన రెండు స్టార్టర్లు, వార్డ్ మెంబర్ పెద్దయ్యకు చెందిన కేబుల్, స్ప్రింకర్‌గన్లు, స్టార్టర్లు, ఎర్రప్పకు సంబంధించిన స్టార్టర్ బాక్సులను గుర్తు తెలియని ఎత్తుకెళ్లారు. రూ.లక్ష విలువైన పరికరాలు చోరీకి గురైనట్లు బాధిత రైతులు తెలిపారు. సోమవారం రామగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

విద్యార్థుల ఎంపికపై హర్షం





విద్యార్థి సాకే సాయికుమార్, విద్యార్థిని చింతా నందిని

ధర్మవరం అర్బన్: జాతీయ సమైక్యత శిబిరానికి కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు చింతా నందిని, సాకే సాయికుమార్ ఎంపిక కావడంపై ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బెలగావిలోని రాణి చెన్నమ్మ యూనివర్సిటీలో ఈ నెల 20 నుంచి 26 వరకు కర్ణాటక ప్రభుత్వం యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో జరిగే జాతీయ సమైక్యత శిబిరంలో వీరు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోపాల్‌నాయక్, వైస్ ప్రిన్సిపాల్ త్రివేణి, అధ్యాపకులు షమీవుల్లా, చిట్టెమ్మ, కిరణ్‌కుమార్, భువనేశ్వరి, పుష్పవతి, సౌజన్య, సరస్వతి, స్వామి, హేమావతి తదితరులు విద్యార్థులను అభినందించారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందాం

- వైఎస్సార్‌సీపీ కదిరి సమన్వయకర్త మక్బూల్ అహమ్మద్

నల్లచెరువు: జన రంజక పాలన కోసం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ పిలుపునిచ్చారు. నల్లచెరువు మండలం తలమర్లవాండ్లపల్లి, నల్లచెరువు, కె.పూలకుంట గ్రామాల్లో సమన్వయకర్త సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ విజయం కోసం అందరం కలసికట్టుగా పని చేద్దామని సూచించారు. కార్యక్రమంలో నాయకులు బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథనాయుడు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ భాగ్యమ్మ, పార్టీ కన్వీనర్ బట్టి హైదర్‌వలి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ముస్తఫా, నాయకులు కల్లిపల్లి శ్రీనివాసులు, శ్రీధర్‌రెడ్డి, షెక్షావలి, డైరెక్టర్ ఆదిమూర్తి, సచివాలయ కన్వీనర్ డాక్టర్ శంకర్, రఫి, మణి, మౌలాలి, చిన్నపల్లి హరి, శ్రీనివాసులు, చెన్నకృష్ణ, ఖాసీం, ఎంపీటీసీ సుమియా, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



మక్బూల్ అహ్మద్‌కు స్వాగతం పలుకుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మళ్లీ అధికారం జగన్‌దే

కదిరి అర్బన్: మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే అధికారంలోకి వస్తారని, ఇందుకు రాప్తాడులో జరిగిన సిద్ధం సభకు హాజరైన జనమే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా దాదాపు 20 వేలమంది పైచిలుకు కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా సిద్ధం సభలో పాల్గొన్నారని, వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇంతలా ప్రజాదరణ ఉన్న ముఖ్యమంత్రిని తన జీవితంలో ఎన్నడూ చూడలేదన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో సర్వస్వం కోల్పోయిన ప్రజలకు 'నేనున్నాని' భరోసా ఇస్తూ ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమైందన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన



ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట అపర్ణారెడ్డి

నల్లమాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి అన్నారు. మీసాలవాండ్లపల్లిలో సోమవారం ఆమె వైఎస్సార్‌సీపీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్ పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు అశోక్ యాదవ్, పురుషోత్తం యాదవ్, వెంకటనారాయణ, పరమేష్, వెంకట్రమణ, నరసింహులు, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్




బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభిస్తున్న ఎస్పీ

ప్రశాంతి నిలయం: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి తెలిపారు. సంస్కృతి విద్యాసంస్థలలో సోమవారం ప్రారంభమైన యువజనోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. యువజనోత్సవాల్లో తొలి రోజు క్రికెట్ పోటీలకు 30, వాలీబాల్ పోటీలకు 14, కబడ్డీలో 22, బ్యాడ్మింటన్‌లో 11, చెస్‌లో 28, క్యారమ్స్‌లో 26 జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెంథిల్ కుమార్, అకడమిక్ డీన్ డాక్టర్ బాలకోటేశ్వరి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కరాటేలో ధర్మవరం విద్యార్థుల ప్రతిభ

ధర్మవరం అర్బన్: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో ధర్మవరం విద్యార్థులు ప్రతిభ చాటారని కరాటే మాస్టర్ ఇనాయత్‌బాషా తెలిపారు. బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో ఇర్షాద్ సిల్వర్ మెడల్, కుమితే విభాగంలో సిల్వర్ మెడల్, అబూబకర్ సిల్వర్ మెడల్, బ్రాంచ్ మెడల్, కటా విభాగంలో ప్రణవ్ గోల్డ్ మెడల్, కుమితే విభాగంలో సిల్వర్ మెడల్, కటా విభాగంలో శర్విన్‌రెడ్డి గోల్డ్ మెడల్, కుమితే విభాగంలో సిల్వర్ మెడల్, కటా విభాగంలో అనీఫ్ సిల్వర్ మెడల్, కుమితే విభాగంలో బ్రాంచ్ మెడల్, కటాలో సాయిఈశ్వర్ బ్రాంచ్ మెడల్, కటా విభాగంలో మొహమ్మద్ అజాం సిల్వర్ మెడల్, కుమితే విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారని తెలిపారు. కరాటే డో ఇండియా చైర్మన్ సుమన్ తల్వార్ చేతులమీదుగా మెడల్స్, ప్రశంసాపత్రాలు అందించారని వెల్లడించారు. మొత్తం మూడు గోల్డ్‌మెడల్స్, ఐదు సిల్వర్ మెడల్స్, ఆరు బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు.



మెడల్స్ సాధించిన ధర్మవరం విద్యార్థులతో కరాటే మాస్టర్ ఇనాయత్‌బాషా

వలంటీర్ల సేవలు మరువలేనివి



వలంటీర్లకు సన్మానం చేస్తున్న సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ తదితరులు



సేవారత్న అవార్డులు పొందిన వలంటీర్లు వీరే

కదిరి అర్బన్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల ముంగిటకే అందిస్తున్న వలంటీర్ల సేవలు మరువలేనివని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీకాంత్‌చౌదరి ఆధ్వర్యంలో 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం నిర్వహించారు. సమన్వయకర్త మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేశంలోనే ఏ రాష్ట్రమూ అమలు చేయనన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. మేనిఫెస్టోలోని హామీలను 99 శాతం అమలు చేయడంతో పాటు కొత్తగా అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. అనంతరం కదిరి బ్రాహ్మణపల్లికి చెందిన వలంటీర్ గాయత్రి, కుమ్మరవాండ్లపల్లికి చెందిన విజయలక్ష్మిలకు సేవా వజ్ర కింద ఒక్కొక్కరికి రూ.45 వేలు, కాళసముద్రం వలంటీర్ గంగరాజు, కేఎస్ పాళెం అక్కులప్పనాయక్, కదిరి బ్రాహ్మణపల్లి తిరుపాల్‌రెడ్డి, కుమ్మరవాండ్లపల్లి అనురాధ, కదిరి కుంట్లపల్లి షరీఫ్‌లకు 'సేవా రత్న' కింద ఒక్కొక్కరికి రూ.30 వేలు, 'సేవా మిత్ర' కింద 178 మందికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున నగదు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తల హరిప్రసాద్, నాయకులు వజ్ర భాస్కర్‌రెడ్డి, పార్టీ పంచాయతీ రాజ్ విభాగం ఉపాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, ఈఓఆర్డీ అంజనప్పతో పాటు పలువురు వలంటీర్లు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలకు గుర్తింపు

గాండ్లపెంట: ఉత్తమ సేవలందించిన వలంటీర్లకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు అందిస్తోందని ఎంపీడీఓ రామానాయక్ తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 'వలంటీర్లకు వందనం' కార్యక్రమంలో అవార్డులు పొందిన వలంటీర్లకు సన్మానించారు. వేపరాలలో రామిరెడ్డి, కటారుపల్లి చెన్నకేశవులు, గొడ్డువెలగలలో గిరిబాబు, కురుమామిడిలో షేక్.షకీలాబాను, గాండ్లపెంటలో ఆజాద్‌బాషాలను ఎంపీడీఓతో పాటు ఎంపీపీ తాతం జగన్మోహన్, మాజీ జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి సత్కరించి సేవారత్న అవార్డు కింద ఒక్కొక్కరికి రూ.30 వేల చొప్పున నగదు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ, సచివాలయ కన్వీనర్‌లు సికిందర్, యూనుస్, మండలంలోని 7 గ్రామ సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు, పాల్గొన్నారు.

గుడి అభివృద్ధికి విరాళం

నల్లమాడ: ఎద్దులవాండ్లపల్లి తండాలో మారెమ్మ గుడి అభివృద్ధి కోసం నల్లమాడ వైఎస్సార్ సీపీ నాయకులు టీడీ కృష్ణసుమన్‌రెడ్డి రూ.50 వేలు విరాళం ప్రకటించారు. ఈ మొత్తాన్ని సోదరుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి ద్వారా తండావాసులకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పొరకల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న దృశ్యం

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఎన్పీకుంట: మండలంలోని మరికొమ్మదిన్నె, జౌకల పోలింగ్ కేంద్రాలను సెక్టార్ అధికారి లోకేశ్వరరెడ్డితో కలిసి ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ నరేంద్రకుమార్ సోమవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఉండాల్సిన సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యుత్, ఫ్యాన్లు, ఫర్నీచర్, నీరు, టాయిలెట్లు, ర్యాంప్ వంటి సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రెడ్డిభాస్కర్, వీఆర్‌ఓ రఘు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం

ధర్మవరం రూరల్: మార్చి మూడో తేదీన పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సెల్వ సల్మాన్ సూచించారు. సోమవారం దర్శనమల ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సెల్వ సల్మాన్ మాట్లాడుతూ పొరపాట్లకు తావులేకుండా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ కళావతి, డాక్టర్ పుష్పలత, హెల్త్ సూపర్‌వైజర్లు రాజశేఖర్‌రెడ్డి, జైతూన్‌బీ, తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మార్చిలో నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేద్దామని మండల వైద్యాధికారి మహేశ్వరమారుతి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పల్స్ పోలియో కార్యక్రమంపై ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని హెచ్‌ఈ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఎంపీడీఓ రామానాయక్ తదితరులు మాట్లాడారు.



సిబ్బందికి సూచనలు ఇస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

పోలియోను తరిమేద్దాం

ఓడీచెరువు: పల్స్ పోలియోను తరిమేసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని వైద్యులు సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో పల్స్ పోలియోపై సోమవారం శిక్షణ నిర్వహించారు. డాక్టర్లు భాను ప్రకాష్, కమల్ రోహిత్ మాట్లాడారు.

పల్స్ పోలియోపై అవగాహన

తాడిమర్రి: పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైద్యాధికారిణి హరిత పిలుపునిచ్చారు. తాడిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆమె వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలకు పల్స్ పోలియోపై అవగాహన కల్పించారు. సీహెచ్‌ఓ హేమలత, ఎంపీహెచ్‌ఈఓ రామ్‌కుమార్, ఎంపీహెచ్‌ఎస్‌లు, ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోపై ప్రచారం చేయండి

బత్తలపల్లి: బత్తలపల్లి పీహెచ్‌సీలో సోమవారం పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి గంగిరెడ్డి పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై సమీక్ష

అమడగూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో సోమవారం అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందికి పల్స్ పోలియోపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి అపర్ణ మాట్లాడుతూ పల్స్ పోలియోను విజయవంతం చేయాలన్నారు.

సంక్షిప్త సమాచారం

21 మండల సర్వసభ్య సమావేశం

అమడగూరు: ఈ నెల 21న మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అశోక్ కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

ఆర్మీ విభాగం అధ్యక్షుడిగా షేక్ ఇలియాజ్



ధర్మవరం: ముస్లింల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా మాజీ ఆర్మీ సైనికుల విభాగం అధ్యక్షుడిగా ధర్మవరానికి చెందిన షేక్ ఇలియాజ్ ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నిజాం సోమవారం మీడియాకు తెలిపారు. ఎన్నికైన ఇలియాజ్‌ను ప్రజలు అభినందించారు.

నేడు తాగునీటి పథకం ప్రారంభం

ధర్మవరం రూరల్: పట్టణంలోని పోతులనాగేపల్లి జగనన్న లేఅవుట్‌లో రూ.7.50 కోట్లతో ఏర్పాటు చేసిన శాశ్వత తాగునీటి పథకాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మంగళవారం ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు గుర్రం శ్రీనివాసరెడ్డి తెలిపారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ పట్టణ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

వీరనారాయణస్వామికి ప్రత్యేక పూజలు

ముదిగుబ్బ: కన్యకలగొందిలో సోమవారం వీరనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు సంవత్సరాలకు ఒకసారి స్వామి వారిని కమ్మవారిపల్లి నుంచి తీసుకొస్తారు. ఇక్కడ స్వామి వారికి సర్పంచ్ సంధ్య, శివశంకర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ఎన్పీకుంట: వెలిచలమల హరిజనవాడకు చెందిన భాస్కర్ (35) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ కదిరి సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ స్పందించి సోమవారం పార్టీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, స్థానిక నాయకులు ఈశ్వర్‌నాయక్, అంజి చేతుల మీదుగా రూ.10వేల ఆర్థికసాయం అందించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలపై ఆరా

ముదిగుబ్బ: రామస్వామి తండాలోని 71, 72 పోలింగ్ కేంద్రాలను సోమవారం ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై ఆరా తీశారు. ఆర్డీఓ వెంట రెవెన్యూ అధికారులు ఉన్నారు.

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ



మక్బూల్ బాషా

అమడగూరు: ఎస్ఐ మక్బూల్ బాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న బలరామయ్య కదిరి టౌన్‌కు బదిలీ అయ్యారు. తలుపులలో పనిచేస్తున్న మక్బూల్‌బాషా బదిలీపై అమడగూరుకు వచ్చారు. నూతన ఎస్ఐని పలువురు ప్రజాప్రతినిధులు కలసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

వ్యాధిగ్రస్తులపై వివక్ష వద్దు

బత్తలపల్లి: ప్రాణాంతక వ్యాధులబారిన పడిన వారి పట్ల వివక్ష చూపరాదని, సమాజంలో అందరూ కలసి జీవించాలని విహాన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ చంద్రశేఖర్, సతీష్‌కుమార్ సూచించారు. సోమవారం బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో ప్రాణాంత వ్యాధులపై ప్రజలకు కళాజాతా రూపంలో అవగాహన కల్పించారు. కళాజాత బృందం సభ్యులు వెంకటేష్, తరిమెల రాజు, సరోజమ్మ, భీమలింగ, తిప్పేస్వామి, అంజి వీధి నాటకం, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రాణాంతక వ్యాధి, జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో విహాన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు జయలక్ష్మి, సునీ, మంజునాథ, ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతీ పూజ

అమడగూరు: గుండువారిపల్లి సమీపంలోని కేజీబీవీలో పదో తరగతి విద్యార్థులు సోమవారం సరస్వతీ పూజను ఘనంగా చేశారు. సరస్వతీదేవి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలా ఆశీర్వదించాలని విద్యార్థులు వేడుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసుకున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్ఓ వెంకటరమణమ్మ, బోధన సిబ్బంది పాల్గొన్నారు.